వ్యవసాయ సంస్కరణలు సాధించడం నేటి ప్రధాన జాతీయసమస్య

సంస్కరణల్ని అమలుపరిచేందుకు ఆందోళన చేయాలని విజ్ఞప్తి

ఆంధ్ర ప్రదేశ్ కమ్యూనిస్టుపార్టీ ప్రత్యేక మహాసభ తీర్మానం

(జనవరి 2 నుండి 7 వ తేదీ వరకు విజయవాడలో జరిగిన ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుపార్టీ ప్రత్యేక మహాసభ ఆమోదించిన తీర్మానం.)

మన జాతీయార్థిక విధానాన్ని పునర్నిర్మించటానికి ప్రతిపదిక వ్యవసాయాభివృద్ధి అనేది నిర్వివాదాంశం. నేడు మనదేశంలో ఏర్పడ్డ తీవ్ర ఆహార సంక్షోభం, ద్వితీయ పంచవర్ష ప్రణాళిక నిర్వహణకు ఏర్పడిన అతి క్లిష్టపరిస్థితులు ఈ విషయాన్నే స్పష్టంగానిరూపిస్తున్నాయి. కాబట్టి అతి శీఘ్రగతిని వ్యవసాయాభివృద్ధిని గావించటం జాతి శ్రేయస్సును కోరే ప్రతి శక్తుని కర్తవ్యం.

వ్యవసాయాభివృద్ధిని సాధించుటకు వ్యవసాయ సంస్కరణలు మూలకందమని దేశంలోని అభ్యుదయ కాముకులందరూ అంగీకరించిన విషయం.

భూస్వామిక దోపిడీవిధానాన్ని రద్దుగావించి దున్నేవానికి భూమి సంక్రమింప చేసేవిధంగా భూమి పునర్విభజన జరగటం, భూస్వాముల కమతాలకు గరిష్టపరిమితి ఏర్పర్చి అదనపుభూములను భూమిలేని వ్యవసాయ కూలీలకు పేదరైతులకు పంచటం దీని తోపాటు ప్రభుత్వ అధీనంలోవున్న లక్షలాది ఎకరాల సాగుకు లాయకైన బంజరు, లావుపుభూములను భూమిలేని పేదలకు పంచిపెట్టడం, ఇందుకు అవసరమైన వ్యవసాయ సంస్కరణలు అమలు జరపటం నేడు జాతీయ కర్తవ్యంగా మన ముందున్నవి. ఇటువంటి వ్యవసాయిక సంస్కరణల కొరకే కమ్యూనిస్టుపార్టీ దీర్ఘకాలంగా ఆందోళన గావిస్తూ, కూలీ రైతుల పోరాటాలకోసం పోరాడుతూవచ్చింది. ఇట్టి వ్యవసాయసంస్కరణలు అమలు జరపనిదే భూస్వాముల దోపిడీని అంతంచేయడం, గ్రామీణ ప్రజలలో వివిధ తరగతుల మధ్యవున్న ఆర్థిక, సాంఘిక అసమానత్వాలను తగ్గించడం గ్రామీణ ప్రజల జీవనస్థాయిని మెరుగుపర్చడం, వ్యవసాయోత్పత్తిని అధికం చేయడం, తత్ఫలితంగా జాతీయార్థికాభివృద్ధిని సాధించడం సాధ్యం కాదని కమ్యూనిస్టుపార్టీ చాలకాలంనుండి ఉద్ఘాటిస్తూ వచ్చింది

జాతీయాభివృద్ధిని కాంక్షించుతున్న వివిధ రాజకీయపార్టీలు, ప్రజాసంఘాలు శ్రేయోభిలాషులు యెల్లరూ జాతీయ పునర్నిర్మాణ కార్యక్రమములో వ్యవసాయ సంస్కరణలకు నేడున్న ప్రముఖస్థానాన్ని, ప్రాముఖ్యతను గుర్తించుతున్నారు. చివరకు కేంద్ర ప్రభుత్వమూ, ప్రణాళికా సంఘం కూడ వ్యవసాయ సంస్కరణల ప్రాధాన్యతను గుర్తించక తప్పించలేదు. వ్యవసాయోత్పత్తిని అధికం చేసేందుకు, గ్రామీణ ప్రజల మధ్యవున్న తారతమ్యాలను కొంతవరకైనా తగ్గించి గ్రామీణప్రజల జీవనస్థాయిని పెంపొందించేందుకు ద్వితీయ పంచవర్ష ప్రణాళికా కాలం రాష్ట్ర ప్రభుత్వాలు భూస్వాముల కమతాలపై గరిష్ట పరిమితులను ఏర్పర్చాలని, భూస్వాముల అదనపు భూములను, భూములు పోగొట్టుకొన్న కౌలుదారులకు, వ్యవసాయ కూలీలకు, పేదరైతులకుపంచాలనీ సూత్రప్రాయంగానైనా ప్రతిపాదించవలసి వచ్చింది. ఈ విధంగా వ్యవసాయ సంస్కరణల సమస్య పేదల ప్రధానమైన జాతీయ సమస్యగా ముందుకు వచ్చింది.

కాని రాష్ట్రంలో గత దశాబ్దంగా అధికారంలో వుంటూవచ్చినకాంగ్రెసు ప్రభుత్వం భూమిలేని వ్యవసాయ కూలీలకు, పేదరైతాంగానికి భూములను సంక్రమింపజేసే పంథాను అనుసరించడంలేదు పైగా భూస్వాముల ప్రయోజనాలను రక్షించే పంథానే దీక్షతో అనుసరిస్తూవుంది. ఆంధ్రప్రాంతంలో యింతవరకూ కేంద్ర ప్రణాళికా సంఘంవారు సూచించిన మేరకైనా భూసంస్కరణలను అమలుజరప తిరస్కరించుతూ వచ్చింది. కౌలుదార్ల చట్టమంటూ గానించి అనేక సంవత్సరాలనుండి సాగు చేసుకొంటున్న కౌలుదార్లను భూస్వాముల పెద్దయెత్తున వెడలగొట్టడానికి తోడ్పడింది. ఆంధ్ర కౌలుదారీ చట్టం చేసిన తీరు, తరువాత దాన్ని అమలు జరిపిన విధానము కూడా కేంద్ర ప్రణాళికా సంఘం చెప్పే విధానానికి విరుద్ధంగా వుంది. కవులుదారి చట్టం ప్రకారం కౌలుదార్లకు కాకుండా భూస్వాములకే ప్రభుత్వం రక్షణ యిచ్చింది. తరతరాలుగా సాగుచేస్తున్న రైతాంగానికి పట్టాహక్కులు కలిగించకుండా ఈతరాంగాన్ని కేవలం ఎకరాలపై పట్టా హక్కులను యివ్వడానికి కాంగ్రెసు ప్రభుత్వం పూనుకొన్నది. ఎన్నో ఏండ్ల తరబడి బంజరుభూములను సాగుచేసుకుంటున్న సాగుదార్లకు పట్టాలిచ్చేందుకు చర్యలు తీసుకోకపోగా రాజకీయ బాధితులు మేలో సాగుదార్లను భూములనుండి పెద్దయెత్తున తొలగించుతోంది. అలా తొలగించగా మిగిలివున్న శిబాయి జమాదారులపై వెకాలీజు విధించుతోంది. లంకభూములలో 1/3 వంతు భూములను బహిరంగవేలానికి పెట్టుతూ ఎన్నో సంవత్సరాలనుండి సాగుచేసే వారిని భూములనుండి వెడలగొడుతోంది. మిగతా లంక భూములకు కౌలురేట్లను పెంచుతోంది.

ఉన్న చట్టాలను అమలు జరపాలి

తెలంగాణా ప్రాంతంలో హైద్రాబాద్ కౌలుదార్ల, వ్యవసాయ భూముల చట్టంలో గుర్తించబడిన పరిమితమైన హక్కులను సహితం ప్రభుత్వం అమలు జరపడంలేదు. చట్టవిరుద్ధంగా వేలకొద్దీ భూస్వాములు స్వంత సేద్యం పేరుతో పెద్ద యెత్తున రక్షిత కౌలుదార్లను భూములనుండి తొలగిస్తున్నారు; చట్టంలో అనుమతించిన రేట్లకంటే మించి కౌలురేట్లు వసూలు చేస్తున్నారు. అయినప్పటికీ కాంగ్రెసు ప్రభుత్వం రైతాంగ రక్షణకోసం ఏ చర్యా తీసుకోకపోవడంలేదు. ఏండ్లతరబడి లావుపు భూములను సాగుచేస్తున్న శిబాయిజమాదారులకు పట్టాలివ్వడానికి ప్రభుత్వం నిరాకరిస్తోంది. లావుపు భూములు మొత్తం సాగుభూమిలో 1/10 వంతుకంటే తక్కువ వున్నవి అన్న సాకుతో పెద్దయెత్తున వాటి నుండి శిబాయి జమాదారులను పలు ప్రాంతాలలో వెడలగొడుతోంది. చట్టం అనుమతించిన మేరకూడ కొన్ని ప్రాంతాలలోతప్ప తెలంగాణా ప్రాంతమంతా భూస్వాముల కమతాలకు గరిష్ట పరిమితిని ఏర్పర్చేందుకు యింతవరకు ప్రభుత్వం ఎట్టి చర్యలు తీసుకోలేదు. గరిష్ట పరిమితిని తప్పించుకునే దురుద్దేశ్యంతో భూస్వాములు తమ భూకమతాలను బాహాటంగా విభజించుకోవడం, అన్యాక్రాంతాలు గావించడం, అమ్ముకోవడం చేస్తున్నప్పటికీ అట్టి అక్రమ చర్యలను నిరోధించడానికి ప్రభుత్వం పూనుకోవడంలేదు. హైదరాబాదు కౌలుదారీచట్టంలోని 38 (ఇ), 53 (సి) సెక్షనులను అమలు జరుపుతున్న ఖమ్మంజిల్లా, వరంగల్ జిల్లాలలోని ములుగు తాలూకాలలో సహితం భూస్వాములు బాహాటంగా గానిస్తున్న భూమి పంపకాలు, విభజనలు, అన్యాక్రాంతాలను ప్రభుత్వం అనుమతించుతోంది.

38 వ (ఇ) సెక్షన్‌ను అనుసరించి యాజమాన్యపు సర్టిఫికేట్లు యివ్వబడిన అనేకమంది కౌలుదారులకు భూములు స్వాధీనములో లేవు. వారుందరికి భూములు స్వాధీనపరచవలసినదిగా ప్రభుత్వం సూచిస్తోంది.

కర్తవ్యాలు

1. కేంద్ర ప్రణాళిక ఉపసంఘం సూచనప్రకారం సాలీనా రు 3600 ల నికర వ్యవసాయాదాయాన్ని గాని, లేదా రు. 4800 ల మొత్తం ఫలసాయాన్ని గాని యిచ్చే భూమిని ఐదు మంది సభ్యులంగల ఒక కుటుంబానికి గరిష్టపరిమితిగా నిర్ణయించాలి

2. (అ) గరిష్ట పరిమితినుండి తప్పించుకోవాలన్న ఉద్దేశ్యంతో భూకమతాల లెక్కల సేకరణ అర్డినెన్సు ప్రకటించిన (సెప్టెంబరు 20 వ తేదీ) తరువాత జరిగిన భూమి పంపకాలను, బినామీ ట్రాన్సఫర్లను రద్దుచేస్తూ కానున్న వ్యవసాయ సంస్కరణ చట్టం ఏర్పాటుచేయాలి.

(ఆ) ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో తెల్పినవిధంగా యింతకుముందు జరిగిన అన్యాక్రాంతాలను పునఃపరిశీలించి గరిష్ట పరిమితినుండి తప్పించుకునే దురుద్దేశ్యంతో గావించిన భూమి పంపకాలను, ట్రాన్సఫర్లను రద్దుచేయాలి.

3. (అ) హైదరాబాద్ కౌలుదారీ, వ్యవసాయ భూముల చట్టంలోని సెక్షన్లు 38 (ఇ), 53 (సి), (డి) లను తెలంగాణాలోని అన్ని జిల్లాలకు వెనువెంటనే వర్తింపజేయాలి.

(ఆ) ఖమ్మం జిల్లాలోను, వరంగల్ జిల్లా ములుగు తాలూకాలోను హైదరాబాద్ కౌలుదారీ చట్టంలోని సెక్షన్ 31 (ఎ) క్రింద రక్షిత కౌలుదారులుగా పరిగణింపబడిన వారందరికీ సెక్షన్ 38 (ఇ) వర్తింపజేయాలి. రక్షిత కౌలుదారులుగా ధ్రువపత్రాలు దొరికిన కౌలుదార్లందరికీ కౌలుభూములపై యాజమాన్యపు హక్కులను సంక్రమింపజేసి ఆ భూములను స్వాధీనపర్చాలి.

(ఇ) చట్టంలో నిర్ణయించినమేరకు కౌలురేట్లను ఖచ్చితంగా తెలంగాణా ప్రాంతమంతటా అమలు జరిపించాలి

కోర్టుద్వారా కాకుండా భూస్వాములు స్వతహాగా చట్టవిరుద్ధంగా వేసిన రక్షిత కౌలుదార్లందరుకు తిరిగి అయా భూస్వాములనుండి భూములు యిప్పించాలి.

(ఈ) జేకాయాయ, ధర్మాదాయ భూములను సాగుచేస్తున్న వారికి శాశ్వత సాగుహక్కులు కలుగజేయాలి.

4. (అ) ఆంధ్ర ప్రాంతంలో ప్రభుత్వ బంజర్లను, శివాయిజమా భూములను సాగుచేసుకొంటున్న పేదప్రజలకు అట్టి సాగుభూములపై ఎట్టి జాగు చేయకుండా పట్టాలు యివ్వాలి.

తెలంగాణా ప్రాంతంలో బంచరాయి, గటర్ సెంబరు, ఖరీజ్ కాతా పోరంబోకు, - పీకంతాలాబు, నదీ గర్భం భూములను ప్రస్తుతం సాగుచేస్తున్న వారికి పట్టాలివ్వాలి.

(అ) ఇప్పటికే సాగులో వున్న అటవీ బంజర్లను విడగొట్టి సాగుదార్లకు పట్టాలివ్వాలి. నాగార్జునసాగర మహాసంకల్పమున్న అడవిలేని ప్రాంతంలోని సాగులాయకు భూములపైకూడ పట్టాలివ్వాలి.

(ఇ) ఇటు ఆంధ్ర ప్రాంతంలోనూ, అటు తెలంగాణా ప్రాంతంలోనూ లక్షలాది ఎకరాల సాగులాయకు ప్రభుత్వ బంజరు భూములు, బీడులు, కంచెల భూములు వున్నాయి. కొన్ని జిల్లాలలో సముద్రప్రాంతంలో కేంద్ర ప్రభుత్వం ఆధీనంలోవున్న బంజర్లు, ఫారెస్టు శాఖతోవున్న సరిహద్దున్ని బంజర్లు వున్నాయి, వీటన్నిటినీ భూమిలేని వ్యవసాయకూలీలకు, పేదప్రజలకు పంచిపెట్టి అట్టి భూములన్నింటినీ సాగులోకి తేవాలి; అధికాధికోత్పత్తిని సాగించేందుకు భూసంస్కరణలు వుండాలి.

(ఈ) రాజకీయ బాధితుల పేరుతో బంజరుసాగుదార్లను చేదఖలు చేయరాదు.

పేదప్రజలు ప్రస్తుతం సాగుచేసుకుంటూ స్వాధీనం కల్గిన బంజరు భూముల విషయంలో, రాజకీయబాధితులకు ఇంతకు పూర్వం అట్టి సాగుభూములపై యివ్వబడిన పట్టాలను రద్దుగావించి ప్రస్తుత సాగుదార్లకే పట్టాలివ్వాలి. ఇప్పటికిప్పుడే చేదఖలు కాబడ్డ సాగుదార్లకు ఆయా గ్రామాలలోగాని లేదా మరొక చోటగాని లభ్యతనుబట్టి బంజరు భూములను కేటాయించాలి

(ఉ) తెలంగాణాలో ఆబాది (గ్రామకంఠం), భూములను భూస్వాములు పలు ప్రాంతాలలో ఆక్రమించి వున్నారు. అట్టి దురన్యాయ పట్టాలను ఆక్రమించి దురాక్రమణలను విడగొట్టించి స్థానిక పాకిజనులకు, యితర ప్రజలకు యిళ్ళ స్థలాల క్రింద యివ్వాలి.

5 (అ) ఆంధ్రప్రాంతంలో 100 ఎకరాలకు మించివున్న లంక భూములలో 1/3 వంతు భూమిని బహిరంగ వేలం పెట్టాలనే ప్రభుత్వ ఉత్తర్వును రద్దుచేయాలి. ఆయా లంకలను ఫిషరీస్ కోఆపరేటివ్ సొసైటీకు ప్రక్కనున్న రైతుదారీ భూమి శిస్తు రేట్లపై కౌలుకు యివ్వాలి. శిస్తుకట్టి కౌలుకు యివ్వబడిన లంకభూములపై సర్ ఛార్జీలు, యితర పన్నులు విధించరాదు

10 ఎకరాలలోపు లంకలను అంతకుముందునుండి సాగుచేసుకొంటున్న హరిజన సొసైటీల స్వాధీనం నుండి తొలగించి వేరుగ పీల్చివేస్తున్నవి అన్న సాకుతో అన్నితులాల సొసైటీలకు అప్పగించడం జరుగుతోంది ఇలా జేయకుండా హరిజన సొసైటీలకే అట్టి భూములను అట్టిపెట్టాలి.

(ఆ) ఆశేక సంవత్సరాలనుండి ఆంధ్ర ప్రాంతంలో లంక భూములను సాగుచేసుకొంటున్న కౌలుదారులకు, యితర పేదప్రజలకు ఆ భూములపై శాశ్వత పట్టాహక్కులు సంక్రమింప చేయాలి.

6. 1955 ఆంధ్ర కౌలుదారీచట్టం ప్రకారం పెట్టుకున్న పిటీషనులను రెవెన్యూ కోర్టులతో త్రోసివేయబడిన వాటన్నింటిని పునఃపరిశీలించాలి. కౌలుదారీ అర్డినెన్సు వచ్చేవరకటి సాగుచేస్తున్న కౌలుదార్ల లిస్టులను ప్రభుత్వం తయారు చేయించాలి. ఆక్రమంగా చేదఖలు కాబడ్డ కౌలుదార్లకు ఆ యా భూములను తిరిగి యిప్పించాలి. చిన్న భూకామందులు స్వంత సేద్యంకొరకు భూములు తిరిగి తీసుకొన్నఫలితంగా చేదఖలు కాబడ్డ కౌలుదార్లకు భూమి పంపకంలో ప్రాధాన్యత నివ్వాలి.

6. భూసంస్కరణలకు సంబంధించిన చట్టాలను అమలుజరచడం నిరంతర ప్రభుత్వ యంత్రాంగానికి వదిలిపెట్టక అన్ని స్థాయిలలో భూసంస్కరణలవల్ల ప్రయోజనం పొందవలసిన పేదప్రజలకు, వారి సంఘాలకు ప్రాతినిధ్యం వుండే ప్రజాకమిటీలను నియమించాలి. ఈ కమిటీలలో భూసంస్కరణలు అమలుజరగాలని అభిలషించే అన్ని రాజకీయ పక్షాలకు ప్రాతినిధ్యం వుండాలి.

ఆక్షేపణలు, వివాదాలుంటే, పరిష్కరించడానికి భూమి ట్రిబ్యునళ్ళను ఏర్పర్చాలి.

విశ్వాశువు

మతీ! మతీ యీ భువనం
కరాళకాళీ భవనం!
దురంత బాధా విలపద్
దర్విద హింసాప్రవణం!
అహర్నిశలు దశదిశలా
అనంతకోటి జ్యోతులు!
అదేమిటో నరుల బ్రతుకు
లన్నీ చీకటి గోతులు!
సుఖజీవన సాధనమై
వికసించెను మహా ప్రకృతి!
సదా వ్యథారోదనమై
జలదరించు జీవజగతి!
ఒకా నొకని సింహాసన
ముద్ధరించుపనికోసము
అసంఖ్యాక జనానీక
మాత్మార్పణ గావించును!
కృషీవలుని గుండెలలో
విషాదాల నిశీథాలు
పెతలెఱుఁగని పనివందకు
వెన్నెలలో వినోదాలు!
భువీ, దివీ సంధించెడు
భువనయోద్ధ జీతగాఁడు!
విరికిమందు తిని తునికే
నిరాశయుఁడు పైవాఁడు!
ప్రాతరాతి యుగములలో
పరవంజిన నాగరికత
నూతన లయలో దాఁగిలి
మూతలాడుకొంటున్నది!
తల నెరసిన విలువమ్ముల
తమ్ములుగద పెనుబాంబులు
పశువినిమయరీతికి పా
పాయిగదా రూపాయి!
ధనుష్కళా పరీక్షకంటె
ధనశుల్కం తక్కువదా?
మరీటాలూ, డిగ్రీలూ
ఒకేకోవలోనివి గద!
మహోదయాపాడకథా
మార్పేదైనా ధ్యేయం!
వరప్రతారణ దారుణ
పరిణామమ్మది హేయం!
ధరణి పిడిలించు దొరల
దౌర్జన్యం, దమననీతి
మానవతా విధ్వంసక
మార్గములై పెనగొన్నవి!
వేదాంతులు విరచించిన
విధివాద కథాకాండం
కలవారల కండ, సికె
వెలివారల కెదురెండ!
వ్యక్తిగతములైన ఆస్తు
లంటుకొన్నదా కాశం!
సామాన్యుని కింకెక్కడి
దస్తిత్వపు టవకాశం!
సమానతారహితమైన
సమాజమను క్షమాజమున
పరస్పర ద్వేష ఝరీ
సరీసృపము లెగబ్రాకెను!
అనంత దిగ్విజయమునకై
అనుక్షణం పోరాటం!
అనాథ జనపీడనకై
ధనాధిపుల ఆరాటం!
విపజ్జల ధధావర్తపు
తుఫాను హోరెత్తిన యీ
బ్రతుకు కడలి చిలికినచో
దొరకు ఫలం! హాలాహలం!
బాష్పవర్ష సేచనమున
పదునౌ హృదయక్షేత్రం
పెరిగిపోవు దిగులుగాళ
మతి పండేదేమున్నది?
దరిద్రతా పరిక్షుభిత
నిరాశ్రయుల జీవనాడి
ప్రచండ ఝంఝూవాయు
ప్రకంపమున నెండుటాకు!
శతాబ్దాలు జరిగిననూ
జగచ్చరిత మింతేనా?
విజ్ఞానత పెరిగిననూ
విశిష్టతకు తగుదేనా?
మసి కప్పిన మాణిక్యత
మాదిరిగా క్రౌర్యంలో
మసిమితనం, మంచితనం
మాటుమణిగి పోవలెనా?
అయో! అయో! మానవుఁడా!
అయోమయత భరయానక
మ్మాయిన జీవిత వ్యవస్థ
కంజలింతు వెన్నాళ్ళు?
దిగులుకూడు, కన్నీరూ,
దినగండపు సుడిగుండము
లిక్కడూ పొడనూపని
సుఖజగత్తు సృష్టింపుము!
హింసాంశు సౌధసోపానము
లమర్చితివి సజాసరిగ
సరేసరేగాని! ధరా
పరిస్థితులు సరిదిద్దుము!
మహోసమర జాహ్నుగహ
గుహోపహిత శాంతికళా
మహస్సు నావిష్కరించు
మార్గ మెదోనమిత్రీ చు!!

వీర్నీడి విజయదత్

నీతిలహరి

దొరికినుడి కడుపులోని ఇనుపలి మంటలా సూర్యుడు తూర్పుదిక్కున తలెత్తుతున్నాడు. ఆకలిసంగతి మాకే తెలుసని మూకలు మూకలుగా వాకిళ్ళు గాపు కేకలు పెడుతున్నాయి. పూరంతా సొంతమనుకొని బ్రగ్రహించే పూరకుక్క పేదవాని క్రేగులను మొరుకొలుపుతూ పాడుతూంది.

నిద్రలో సుఖ నిముసాల్ని నెమరేసుకుంటున్న దరిద్రుడితో బాటు కడుపులోని ఆకలి లేచి కూర్చుంది. అలవాటు ననుసరించి చెయ్యి మంత మీదకు పోయింది ముంతలోని నీళ్ళు సొంతంగా కడుపులోకి దారితీశాయి. భగ భగమండే ఆకలిమంటల నెత్తిన చల్లిన చన్నీళ్ళు కడుపులో తడతడ పుడికేయి.

మెల్లిగాలేచింది కళేబరం. కాదు. తోలుగప్పిన అస్థిపంజరం. తలక్రింద వున్న అతుకులతోలే చంక నెక్కింది.

కథ కాదిది నిజం నిజం!

"దొంగ!"

'అక్షరమూర్తి'

తిరిగిపోయిన కంకరకర్రబేతికివచ్చింది. బరువెక్కి మూతలుపడుతున్న రెప్పలను కనుపాపలు నీరసంగా నిలదొక్కుకుతున్నాయి. తడబడుతున్న కాళ్లు తమపని చెయ్యడానికి తంటాలు పడుతున్నాయి. మెల్లిగా కదలింది ఆ అస్థిపంజరం.

గుర్రుపెట్టిమొద్దునిద్రపోతున్నాడు ఒక ముద్దులపట్టి.

"కాస్త అన్నంతిని కునుకు తీద్దువు గానిలే నాయనా..." లాలిస్తూంది మాతృదేవత.

"నేను లేవనుగాక లేవను పో..." అంటున్నాడు ఆ గారాబుబిడ్డ.

"అమ్మా అన్నం..." దండం పెట్టేడు దరిద్రుడు.

"అప్పుడే దరిద్రుడు అన్నానికి? పో..." అంది ఆ తల్లి.

కళేబరం కదలింది

"అమ్మా ఆకలి..." మరో యిల్లాలికి మొరపెట్టుకున్నాడు ముష్టివాడు.

"వాకిలిలో నిలబడి ఆకలి అని అరుస్తే రోకలిపట్టుకురాకలనుజాగర్త" ఎగిరిపడిందా యిల్లాలు.

దరిద్రజీవత కదలిపోతూంది

"కడుపుకుండి పోతూంది తల్లీ..."

"చెయ్యి ఖాళీలేదు నాయనా..."

"కళ్ళు తిరిగి పోతున్నాయమ్మా"

"బియ్యం నిండుకున్నాయిరా అబ్బీ..."

"ప్రాణం పోతూంది తల్లీ..."

"త్వరగా పక్కింటికి పోరా బాబూ..."

"మంటలు... మంటలు... ఆకలి మంటలు...ఆకలికి అదులైపోతూంది జనం. ఆత్మహత్య అధికమై పోతున్నాయి. కన్నబిడ్డలను వొక్క కబళంగా మింగుతున్నారు. పట్టెడు మెతుకులకోసం మానాన్నీ అభిమానాన్నీ అమ్ముకుంటున్నారు. ఎక్కడచూసినా దరిద్రం...కరువు... కాటకం..నిరుద్యోగం...పనులు లేవు. సమ్మె లెక్కపెరుగుతున్నాయి. ఆకలి మంటల కాగలేని దరిద్రులు దోపిడీలు చేస్తున్నారు. దరిద్రులు దొంగలుగా మారిపోతున్నారు.

దరిద్రులు దోపిడీలు చేస్తున్నారు!

దరిద్రులు దొంగలుగా మారిపోతున్నారు...!"

తాపీగా పొట్టొన్ని పేపరు చదువుకొంటున్నాడో పెద్దమనిషి.

"పనిలేదు. తిండిలేదు సోమరిపోతులు!" సణుక్కుంటున్నాడు.

"బాబూ ధర్మం చేయించండి" ప్రాధేయపడింది దరిద్రం.

"ధర్మం చేయడానికి తేరగా నీతాత సొమ్మేమీ యిక్కడ దాచిపెట్టలేదు. ఎక్కడైనా పనిచేసుకొని బ్రతుకు పో..."

"పనులు దొరకడం లేదు బాబయ్యా"

"అవున్లే అడుక్కుతినడం తప్ప మీకు చేతనైనపని లేనేలేదు. పనులు బ్రతిమాలడం, రాత్రి పెరిగిపనడం... నడుసుడు."

అంతలోనే సూర్యుడు సాగిపోతున్నాడు. పేదవాని కాళ్ళు తప్పనిసరిగా తప్పడడుగులు వేస్తున్నాయి సానుభూతి చూపుతున్నాడుకొందరు. చాలగొడతా మంటున్నారు కొందరు, ఆగ్యోపాలం అసేవాళ్ళేగానే కాలుగుమేతుకుల నిదిపేగాధుడే కనబడడంలేదు. ఆకాశంలో మండిపోతున్నాడు సూర్యుడు. దరిద్రుడి కడుపులో మండిపోతూంది ఆకలి.

ఆకలిమంటలు...

ఆకలి...ఆకలిపోవాలంటే అన్నం కావాలి. అన్నంకావాలంటే డబ్బు దొరకాలి. డబ్బు దొరకాలంటే పని చెయ్యాలి. పని చెయ్యాలంటే శక్తి కావాలి. శక్తి కావాలంటే తిండి తినాలంటే...?

ఆకలిపోవాలంటే ప్రాణంపోవాలి.

ప్రాణమున్న ఆకలం కదలిపోతూంది

శాఖీనపోటర్లలో ఫలహారాలు పట్టిస్తున్నారు కొందరు. మిఠాయి కొట్లలోపడి మెక్కుతున్నారు మరికొందరు. దరిద్రుడు ఒక మిఠాయి కొట్టుపక్కకు జేరాడు. రకరకాల రుచ్యమైన పదార్థాలు, ఆ పదార్థాలమీద కొల్లలు కొల్లలుగా కొలువుతీర్చిన ఈగలు, దోమలు... దరిద్రుడినోరు వూరిపోయింది.

కొనేవాళ్లు కొంటున్నారు. తినేవాళ్లుతింటున్నారు.

అట్టగట్టినకళలతో, ఎముకలనంటిన పొట్టలతో, తిరిగి, మానిన శింకిపాతలతో శనగేవరతథర్తులు, పెద్దమ్మమొద్దులబిడ్డలు చేతులుజాచి దీనంగా యాచిస్తున్నారు.

ఒక గొప్పింటి బిడ్డ మిఠాయి కొనుక్కుతింటూంది. ఒక ముష్టిపిల్ల ఆశతో అర్థించింది. అసహ్యంతో కసరికొడుతూంది ధనదేవత. దరిద్రానికి కుక్కలుపోటీ వచ్చాయి. తులసాగా కుక్కలకు మిఠాయిముక్కలు విసరుతూంది ఆ పిల్ల కుక్కలూ, మనుష్యులూ ఆ మిఠాయి ముక్కల కోసం కొట్టుకుచస్తున్నారు.

ఆశతో మిఠాయి ముక్కలవేపూ, ఆకలిదనంతో అడుక్కుతినేవాళ్ళవేపూ, అసూయతో ఆ గొప్పింటి పిల్లవేపూ చూస్తున్నాడు ముష్టివాడు. ఆ మిఠాయి తనకి కావాలి కానీ ఆ పిల్ల యాచిస్తే యిస్తుందా? ఇవ్వదు. తీసుకు అమిఠాయి కావాలంటే ఏంచెయ్యాలి?

ఆకాశంలో రెక్కలు చాచుకు ఎగురుతూంది; వోక గ్రద్ద. ఎగురుతూవున్నగ్రద్ద వున్నట్టేవుండి చటుక్కున క్రిందకు దిగింది. రివ్వున వచ్చి చేతిలోని మిఠాయిని తన్నుకుపోయింది.

కెవ్వునమంది కేకపెట్టింది పాపమా పిల్ల. గబగబాకొట్టుకుంటున్న గుండెలను గట్టిగా అదుముకున్నాడు దరిద్రుడు. మొద్దొచ్చే ఆ పిల్ల మొహం తిన్నబోయింది. కళ్ళలో నీళ్ళు గిర్రున తిరుగుతున్నాయి. చీరుకుపోయి రక్తాన్ని చిమ్ముతున్న ఆ పిల్ల చిన్నారి వేళ్ళు చూస్తుంటే దరిద్రుడి కడుపు తరుక్కుపోతుంది.

కదలిపోతున్నాడు దరిద్రుడు. కడుపులో మండిపోతూంది ఆకలి. నెత్తిమీద మండిపడుతున్నాడు సూర్యుడు. వడగాల్పు వేడికి వుక్కిరిబిక్కిరైపోతూంది జనం. వట్టివేళ్ళ తడికలచాటున, పంకాల పక్కన, చల్లని పానీయాలు సేవిస్తూ పెళ్ళాం బిడ్డలతో కేరింతాలు కొడుతున్నారు కొందరు అదృష్టవంతులు దరిద్రుడి నోట తడి ఆరిపోయింది. దాహంతో నాలుక పిడచగట్టుకుపోతూంది. తిండి లేకపోతేమానె కానీని మంచినీళ్లయినా త్రాగుదామనుకుంటే కుళాయిలు కట్టేశారు.

"అమ్మా! కాసిని మంచి నీళ్ళు పోయించండితల్లీ! దాహంతో చచ్చిపోతున్నాను." గోలపెడుతున్నాడు ముష్టివాడు.

"మంచినీళ్లు మోసుకొచ్చేటప్పటికి నూనెడుములు ముక్కలౌతున్నాయి. నీకుగూడా ఎక్కడ తీసుకొచ్చి పోస్తాం! నడుండు" అంది ఆ అన్నపూర్ణ.

దరిద్రుడికి ఒక యిల్లేమిటి? ఒకరు పొమ్మన్నారని అభిమానమేమిటి? ఆకలిబాధచస్తే బాగుండునన్పిస్తూంది. చచ్చిపోవాలని ప్రయత్నిస్తే చాలగొట్టి రక్షిస్తామంటూందిదేవుడ్డు. దరిద్రుడు మరో యింటికి వెళ్లేడు. అన్నం అడుగుచే అనుకు తలుపులే తెరుచుకోవుగాబట్టి మంచినీళ్లకోసం మొర్రో మని అరిచాడు.

ఆ ఆక్రోశంలోని ఆవేదన గుండెలోతులలో గురుకలెడుతున్న జాలిని మేలుకొలిపింది వోతల్లికి. "వుండు నాయనా మంచినీళ్లకేంభాగ్యం! పట్టుకొస్తాను." అందిఆమె. ప్రాణాలనిలబెట్టే ఆ అమృతకోసం ముష్టివాడి కళ్ళు మిలమిల మెరిపోతున్నాయి. ఆమె కెంబుతో నీళ్ళు తెచ్చింది. ముష్టివాడు మూతను పట్టేడు. చెంబులోని నీళ్ళు ముక్కలుగా పెర్తున్నాయి.

చావడానికి సిద్ధపడుతున్న మనిషికి

(మిగతా 4వ పేజీలో)

ఫ్రెంచి ముష్కరత్వాన్ని ఎదుర్కొంటున్న అల్జీరియా ప్రజల స్వాతంత్ర్య సమరం

ద్వితీయ ప్రపంచ యుద్ధానంతరం ఆసియా - ఆఫ్రికా దేశాలకు చెందిన 180 కోట్లకుపైన బలం దాస్యపుటంచుల నుండి విముక్తిచెంది స్వేచ్ఛాస్వాతంత్ర్యాన్ని పీల్చుకుంటున్నారు. ఇంకా మరికొన్ని దేశాలు స్వాతంత్ర్యపథంవైపు పురోగమిస్తున్నాయి. అటువంటి వాటిలో ఉత్తరాఫ్రికాలోని అల్జీరియా, సైప్రస్‌లవంటి ప్రధాన సమస్యలు ప్రపంచాన్ని ఎదుర్కొంటున్నాయి.

ఉత్తరాఫ్రికాలో అంతర్భాగంగా వున్న ట్యునీషియా, మొరాక్కోలు; లిబియా, ఇండోచైనా, సిరియాలు ఫ్రెంచి సామ్రాజ్యవాద విష కౌగిలి నుండి విముక్తిచెంది దాదాపు 10 సంవత్సరాలు గడిచాయి. అయితే ఉత్తరాఫ్రికా సమస్యలో అంతర్భాగంగా వుండాల్సిన అల్జీరియా సమస్య మాత్రం నేటికీ అపరిష్కృతంగానే వుండిపోయింది. అంతేగాదు, యిటీవల స్వాతంత్ర్యాన్ని సాధించుకున్న ట్యునీషియా, మొరాక్కోల విషయంలో కూడా ఫ్రెంచి వాళ్లు యింకా దుష్ట బుద్ధితోనే వ్యవహరిస్తున్నారు. మొరాక్కోకు సంబంధించిన ఇఫ్నీ ప్రాంతంమీద యింకా ఆధిపత్యాన్ని వదలతలచుకోలేదు. అలాగే విశేషించి నాశాత్రయం మీకహో ట్యునీషియాలోని సైనిక స్థావరాలన్నిటి నుంచి ఫ్రెంచి సైన్యం ఉపసంహరించబడి, ట్యునీషియా తన పూర్తి స్వాతంత్ర్యాన్ని పొందగల్గే పక్షంలో ఫ్రాన్స్‌తో రక్షణసంధి చేసుకోడానికి తాను సిద్ధంగా వున్నానని ప్రెసిడెంట్ బోర్గిబా యిటీవల ఒక ప్రకటన చేశారు.

ఉత్తరాఫ్రికా సమాఖ్య: అల్జీరియా జాతీయోద్యమం

అల్జీరియన్ ప్రజలు ఫ్రెంచివారి కాస్యలంధ్రాలనుండి విముక్తిపడేందుకై, సుదీర్ఘకాలంగా తీవ్రపోరాటాన్ని సాగిస్తున్నారు. అల్జీరియా జాతి పితగా గుర్తించబడ్డున్న శ్రీ మెస్సాలీ 1921 ప్రాంతంలో తన పత్రికపైన "అటాయాలీ నార్త్ ఆఫ్రికనీ" ద్వారా ట్యునీషియా, మొరాక్కో, అల్జీరియాలు కలసి ఉత్తరాఫ్రికా సమాఖ్య గా రూపొందాలనితలంచాడు. ఆ తర్వాత దాని కనుగుణ్యంగానే అల్జీరియన్ ప్రజానీకం కూడా ఉజ్వల పోరాటాలు సలిపారు. మెస్సాలీ 1930 లో అల్జీరియా ప్రజాస్వామ్యవాదుల జాతీయ సమితిని యేర్పరచాడు. కాని లాభం లేకపోయింది. బలప్రయోగం నుండి విముక్తి చెందేందుకై 1945 లో అల్జీరియన్ ప్రజలు సాగించిన ఉద్యమంపై ఫ్రెంచి ప్రభుత్వం దాడిచేసి దాదాపు సలభై వేలమంది అల్జీరియన్లను తనపొట్టనిపెట్టుకుంది. ఆ తరువాత యిటీవల గత మాదు సంవత్సరాలుగా అల్జీరియా అంతటా తీవ్ర నిర్బంధ విధానం కొనసాగుతోంది. దీనికి సమాధానంగానే జాతీయ విమోచనోద్యమ సమితి అధ్యక్షుడైన అల్జీరియన్ ప్రజల స్వాతంత్ర్యాన్ని సిద్ధికై ఎన్నో త్యాగాలకు సన్నద్ధులయ్యారు. ఇటీవల తెలియవచ్చిన లెఖ్ఖల్ని బట్టి ఫ్రెంచి సామ్రాజ్యవాదుల దుష్టత్వంవల్ల అల్జీరియన్ జాతీయోద్యమంలో మరణించినవారి సంఖ్య కాదాపు 5 లక్షలకుపైగా వుంది. ఇదేసమయంలో అల్జీరియాలో 8 లక్షల మంది ఫ్రెంచి సైన్యం తిష్టవేసుకునివుంది. దీని పోషణభారాన్నంతా ఫ్రెంచి ప్రభుత్వం ఫ్రెంచి ప్రజల మీదనిధించే విపరీత పన్నులనుండే అభిస్తాయి. దీనికితోడు అమెరికన్ సామ్రాజ్యవాదుల సహాయంకూడావుంది. ఇన్ని విధాల సహాయం అందినా ఫ్రెంచివారు అల్జీరియా ప్రజల వైశ్యాన్ని జ్వాలను అర్పలేకపోతున్నారు. ఈ విషయం పై "నేషనల్ లిబరేషన్ ఫ్రంట్" ఆధ్వర్యాన సడుపబడుతున్న "కిస్టైన్సు అల్జీరియన్" అనే పత్రిక అల్జీరియా ప్రజల దృఢ విశ్వాసాన్ని యిలా వ్యక్తపర్చింది: "మేము (అల్జీరియన్లు) ఏ దేశ భూభాగాన్నిగాని జయించదామని కోరుకోవడం లేదు. కాని మా సార్వభౌమాధికారాన్ని పదిలపర్చుకోవాలని కోరుకుంటున్నాం. మా జాతీయ మండలాన్ని వలస ఆధిపత్యం నుంచి విముక్తి చేయడమే మా లక్ష్యం. అలాగే మా కోర్కెలను మరొకరి మీద రుద్దాలని ఉద్దేశం మాకులేదు. మేం కేవలం శాంతి; సంప్రదింపులను కోరుకుంటున్నాం"

ఫ్రెంచి రాజకీయ వ్యవస్థలో ప్రధానమైన లోపం - నిలకడగల ప్రభుత్వాలు లేకపోవడమే. దీనివలన కేంద్ర జాతీయార్థిక, రాజకీయరంగాల్లో ప్రదర్శనమవుతున్న తీవ్ర సంక్షోభాలు. ఒక ప్రభుత్వం పతనమై మరో ప్రభుత్వం ఏర్పడ్డానికి ఇటు ఫ్రెంచి ప్రజానీకానికిగాని అటు అల్జీరియా వలస ప్రజలకిగాని ఆశచరమైన ప్రజాతంత్ర సంస్కరణలు అమలుజరగడంలేదు. కారణం - తన వలసల్ని రక్షించుకోవడంకు, ముడి పదార్థాలకు నిలయమైన సహారా యెడారిని (ఇది ట్యునీషియా, మొరాక్కో, అల్జీరియాలకు సంబంధించినది) దోపిడీ చేద్దామనే ఉద్దేశంతోను విపరీతంగా డబ్బును గుప్పిస్తున్నారు ఫ్రెంచి సామ్రాజ్యవాదులు. ఫలితంగా ఫ్రెంచి ఆర్థిక వ్యవస్థ నేడు తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది.

దీనికి కారణం. ఈ వలసయుద్ధంవల్ల ఫ్రెంచిప్రజలంతా ఆర్థికబంధులకు గురికావడమే గాక, సైనిక పోరాటాలలో ప్రాణనష్టంకూడా అపారంగా జరిగింది."

అల్జీరియాసమస్య-ఫ్రెంచి నేషనల్ అసెంబ్లీ నిర్ణయాలు

అంతేకాక దేశంలోని ప్రజాతంత్రవాదులందరూ అల్జీరియాలోని వలస యుద్ధానికి స్వస్తి చెప్పి, యిటు జాతీయోత్థికరంగాన్ని పటుతరం చేయనుంటున్నారు. కాని ఇంతవరకూ ఏ ఒక్క ఫ్రెంచి ప్రభుత్వం కూడా ఈ కోర్కెల్ని ఖాతరుచెయ్యలేదు. మొదుమిక్కిలి అల్జీరియాను ఏకాంగా ఫ్రాన్స్ దేశంలో అంతర్భాగంగా రూపొందిద్దామా అనే తహతహతో దుష్టసన్నాహాలకు ఒడిగట్టారు. ఉదాహరణకు, గతంలో ఫ్రెంచిప్రధానిగా వున్న గైమోలే 1957 జనవరి 9 వ తేదీన ఒక ప్రకటన చేశాడు: "అల్జీరియాలో అధిక సంఖ్యాకులు ముస్లిములే అయినప్పటికీ, అల్జీరియాను ఆధునిక దేశంగారూపొందించినఖ్యాతి యూరోపియనులు మరిచిపోకూడదు ... అల్జీరియాను ఫ్రాన్స్ ఎన్నటికీ విడనాడదు." ఈ ప్రకటన అమెరికా, యూరప్ సామ్రాజ్యవాద ప్రభుత్వాల దన్నూ మోదాల్ని పొందింది. తెల్లవాళ్ళు అల్జీరియాను ఆధునిక దేశంగా రూపొందించారు అంటే అది వాళ్ళ స్వార్థ ప్రయోజనాల దృష్ట్యా మాత్రమే నన్నది స్థానం మోలేకు కల్గలేదు. అదేవిధంగా 1957 ఆగస్టు నెలలో అప్పటి ఫ్రెంచి ప్రధాని మనోరీ తయారుచేసిన "అల్జీరియా ప్రతిపత్తి"ని గూర్చిన ఒక ఖర్తుప్రణాళికను ఫ్రెంచి జాతీయ కానసభలో ప్రవేశపెట్టాడు. ఈ ప్రణాళికలో మనోరీ అల్జీరియాపట్ల నిరంకుశంగానే ప్రవర్తించాడు. అల్జీరియా ఎస్టేటరిస్టులూ, ఫ్రాన్స్ లో అతర్భాగం కావల్సిందే నన్నాడు. ఇంతకంటే అంతర్జాతీయ న్యాయ సూత్రాల్ని ఉల్లంఘించే మరో ప్రణాళిక ఏమీవుండదేమో!

అలాగే ఇటీవల కాలంలో గద్దెనెక్కిన ఫ్రెంచి ప్రధాని పిల్లర్డ్ అల్జీరియా కేసు ఒకరకు తేడాదని పత్రికా సమావేశంలో ప్రకటించి ఆ ఆశల్ని యీనాడు బద్దలుచేశాడు. ఇటీవల ఈ విషయంపై ఫ్రెంచి జాతీయ కానసభలో పిల్లర్డ్ మంత్రివర్గానికి, కొండే-ఫ్రాన్స్ వర్గానికి అభిప్రాయభేదాలు పొడసూపాయి. దేశంలో పెరిగిపోతున్న ధరలపెరుగుదల జాతీయతనన్లు తక్కువలు వుండడం వల్ల పిల్లర్డ్ "పాదుపు ఉద్యమా"న్ని ప్రారంభించడానికి జాతీయ కానసభద్వారా కొన్ని నిర్ణయాల్ని తీసుకున్నాడు. కాని అల్జీరియాలో వలస యుద్ధాన్ని అంతిమొందించేందుకు ఎటువంటి "పాదుపు ఉద్యమాన్ని" లేవదీసేందుకు అసమర్థ డయ్యాడు. ఇప్పుడేగాదు; లోగడ మంత్రివర్గంలో ఆర్థికమంత్రి గావున్న ఈ పిల్లర్డ్ జాతీయార్థికాభివృద్ధికంటూ కొన్ని సూచనలు చేశాడు. వీటిపైన వ్యాఖ్యానిస్తూ "లండన్ సైంటిఫిక్ ప్రెస్" అనే పత్రిక ఇలా వ్రాసింది:

"పిల్లర్డ్ విలక్షణం, ఆర్థికంగా ఫ్రాన్స్ ధనిమన్యుల్ని నాలవరకు అల్జీరియా సంక్షోభానికి పరిష్కారమార్గాన్ని కనుకొనడంమీదనే ఆధారపడివుంటుంది. ఈవాదం ఫ్రాన్స్‌కు పెద్ద పెట్టుబడులు అవసరమయ్యాయి. కాని వాటికి సరైన వన్నాని వసూళ్ళార్థ లేక పోతోంది. ఇగ అతి ప్రధాన సమస్య. వస్తువులకు ధరలు పెరగడం కనీసం నిరోధించబడితే ఫ్రెంచి జాతీయ కానసభలో పిల్లర్డ్ మంత్రివర్గానికి, కొండే-ఫ్రాన్స్ వర్గానికి అభిప్రాయభేదాలు పొడసూపాయి. దేశంలో పెరిగిపోతున్న ధరలపెరుగుదల జాతీయతనన్లు తక్కువలు వుండడం వల్ల పిల్లర్డ్ "పాదుపు ఉద్యమా"న్ని ప్రారంభించడానికి జాతీయ కానసభద్వారా కొన్ని నిర్ణయాల్ని తీసుకున్నాడు. కాని అల్జీరియాలో వలస యుద్ధాన్ని అంతిమొందించేందుకు ఎటువంటి "పాదుపు ఉద్యమాన్ని" లేవదీసేందుకు అసమర్థ డయ్యాడు. ఇప్పుడేగాదు; లోగడ మంత్రివర్గంలో ఆర్థికమంత్రి గావున్న ఈ పిల్లర్డ్ జాతీయార్థికాభివృద్ధికంటూ కొన్ని సూచనలు చేశాడు. వీటిపైన వ్యాఖ్యానిస్తూ "లండన్ సైంటిఫిక్ ప్రెస్" అనే పత్రిక ఇలా వ్రాసింది:

"పిల్లర్డ్ విలక్షణం, ఆర్థికంగా ఫ్రాన్స్ ధనిమన్యుల్ని నాలవరకు అల్జీరియా సంక్షోభానికి పరిష్కారమార్గాన్ని కనుకొనడంమీదనే ఆధారపడివుంటుంది. ఈవాదం ఫ్రాన్స్‌కు పెద్ద పెట్టుబడులు అవసరమయ్యాయి. కాని వాటికి సరైన వన్నాని వసూళ్ళార్థ లేక పోతోంది. ఇగ అతి ప్రధాన సమస్య. ఇప్పటికే ఫ్రెంచి జాతీయ కానసభలో పిల్లర్డ్ మంత్రివర్గానికి, కొండే-ఫ్రాన్స్ వర్గానికి అభిప్రాయభేదాలు పొడసూపాయి. దేశంలో పెరిగిపోతున్న ధరలపెరుగుదల జాతీయతనన్లు తక్కువలు వుండడం వల్ల పిల్లర్డ్ "పాదుపు ఉద్యమా"న్ని ప్రారంభించడానికి జాతీయ కానసభద్వారా కొన్ని నిర్ణయాల్ని తీసుకున్నాడు. కాని అల్జీరియాలో వలస యుద్ధాన్ని అంతిమొందించేందుకు ఎటువంటి "పాదుపు ఉద్యమాన్ని" లేవదీసేందుకు అసమర్థ డయ్యాడు. ఇప్పుడేగాదు; లోగడ మంత్రివర్గంలో ఆర్థికమంత్రి గావున్న ఈ పిల్లర్డ్ జాతీయార్థికాభివృద్ధికంటూ కొన్ని సూచనలు చేశాడు. వీటిపైన వ్యాఖ్యానిస్తూ "లండన్ సైంటిఫిక్ ప్రెస్" అనే పత్రిక ఇలా వ్రాసింది:

"పిల్లర్డ్ విలక్షణం, ఆర్థికంగా ఫ్రాన్స్ ధనిమన్యుల్ని నాలవరకు అల్జీరియా సంక్షోభానికి పరిష్కారమార్గాన్ని కనుకొనడంమీదనే ఆధారపడివుంటుంది. ఈవాదం ఫ్రాన్స్‌కు పెద్ద పెట్టుబడులు అవసరమయ్యాయి. కాని వాటికి సరైన వన్నాని వసూళ్ళార్థ లేక పోతోంది. ఇగ అతి ప్రధాన సమస్య.



అల్జీరియాలో యుద్ధం కొనసాగినంత కాలం జాతీయార్థికరంగంలో కొన్నివందల పెట్టుబడుల సమస్య అపరిష్కృతంగానే వుండిపోతుంది."

అల్జీరియన్ జాతీయవాదుల కోర్కెలు

ఇన్ని విధాలుగా అల్జీరియాలో ప్రదర్శనమవుతున్న ఫ్రెంచి ముష్కరత్వానికి కారణాలేమిటి? కేవలం తన వలస విధానాన్ని కొనసాగించడమే ఫ్రాన్స్ ప్రధానోద్దేశమా లేక అల్జీరియాలోని మైనారిటీ వర్గాల హక్కులకి భంగం కల్గిందనా? వీటిలోకల్లా ఫ్రెంచి సామ్రాజ్యవాదుల దోపిడీ విధానానికి అల్జీరియన్ జాతీయవాదులు ఎదుర్కొడ్డి నిలబడడమే ప్రధానసమస్య! అల్జీరియాలోని యూరోపియన్ మైనారిటీ సమస్యకి ప్రధాన సమస్యగా చిత్రించడం ఫ్రాన్స్ దుష్టప్రచారానికి ప్రబల నిదర్శనం. అల్జీరియాలోని 85 లక్షల నుండి ప్రజల్లోను యూరోపియన్ల సంఖ్య 8 లేక 9 లక్షలు మాత్రమే! ఇంతేకాక విశేషమేమంటే ఇందులో 4 లక్షల 10 లేకపోతుంది ఫ్రెంచివారు. మిగత బహుశా స్పానిష్, మాల్టీష్, యూదు జాతులకు సంబంధించినవారు. అయితే వీరందర్నీ కలుపుకుని ఫ్రెంచిజాతివారుగా జనగణ్యం చేయడం 1871 లో ఏకపక్ష నిర్ణయం తీసుకున్నారు. ఈ నిర్ణయాన్ని ఫ్రెంచి ప్రభుత్వ, జారీచేసింది. దీనితో వీరందర్నీ "ఫ్రెంచిపౌరులు" గా ముద్రవేశారు! ఇక విషయానికొస్తే ఇటీవల భారతదేశాన్ని సందర్శించిన అల్జీరియా నాయకులు శ్రీలానీ, భక్తిఖాన్ తెలియజేశారు. అంటే గాదు, 1956 వ సంవత్సరంలో భారతదేశాన్ని సందర్శించినప్పుడు, అల్జీరియా జాతీయోద్యమ నాయకులైన లమాత్, మహమ్మద్ యాజిద్‌లు ఢిల్లీ పత్రికా గోష్ఠిలో తెలియజేశారు.

"అల్జీరియాలోవున్న పదిలక్షలమంది యూరోపియన్ అల్పసంఖ్యాకులపట్ల మాకెట్టి జాతివ్యేషమేలేదు. అల్జీరియాలో వున్న ఫ్రెంచివారిని సమాన హక్కులతో అల్జీరియా పౌరసత్వాన్నిచ్చి గౌరవిస్తాము. కాని వారు మా ప్రజల పక్షమున నిలబడి పోరాడుతున్నారు. ఇప్పటికే ఫ్రెంచి ప్రభుత్వానికి అల్జీరియా ప్రజల కోర్కెలు తెలియజేశాం. ఈ విషయంలో భారతప్రభుత్వ దృక్పథాన్ని శ్రీ కృష్ణమేనన్ యిలా వివరించారు. "అల్జీరియా సమస్యపరిష్కారంలోని ఫ్రెంచి కానసభ అమోఘమైన కానసాన్ని అల్జీరియా ప్రజలతో సంప్రదించవలసి వుంటుంది...జాతీయస్వాతంత్ర్య సూత్రమే భారత ప్రభుత్వ దృక్పథానికి మూలసూత్రం. అన్నిరంగాలకు స్వాతంత్ర్యం ఉండాలి. అంతేగాని వలసదేశాల స్వాతంత్ర్యం విషయంలో జాతీయవాదులను భారత ప్రభుత్వం ఎన్నటికీ సహించదు" అనేవిధంగా ఇటీవల ఆసియా - ఆఫ్రికా రాజ్యాల కైరో సమావేశ రాజకీయ ఉపసంఘం కూడా అల్జీరియన్ ప్రజల జాతీయోద్యమాన్ని బలపరుస్తూ, తక్షణమే స్వాతంత్ర్య సిద్ధి జరగాలని కూడ తీర్మానించింది.

ఇటీవల ఉత్తర అట్లాంటిక్ కూటమి పారిస్ సమావేశ నిర్ణయాలతో ఫ్రెంచి ప్రభుత్వానికి, ప్రజలకి మంచికంటే చెడే జరగడానికి అవకాశంవుంది. ఎప్పుడో ఒకసారి ఒక ప్రఖ్యాత జర్నలిస్టు "యూరప్‌లో ఫ్రెంచిమిత్రులు ఒట్టి అనుకులు" అన్నాడు. దీన్ని అవకాశంగా తీసుకుని బ్రిటన్ - అమెరికాలు కూటమి పైశ్యయ్యకి గానం ఎక్కువభాగం ఫ్రాన్స్‌మీద నడ్డడం ఖాయం. దీనితో ఫ్రెంచి ప్రజలు మరింత "అభద్రతలు" గావడం ఖాయమే. తద్వారా అల్జీరియా యుద్ధంలో యిప్పటికే మునిగిపోయిన వ్యయంతో కూడుకున్న ఫ్రెంచి ఆర్థికవిధానం మరింత భిన్నాభిన్నమై పోవడానికి అవకాశాలున్నాయి.

అలాగే ఉత్తరాఫ్రికాలో ఒకే ఒక సమస్య — అది స్వాతంత్ర్య సమస్య. ఫ్రాన్స్ దీనిని గుర్తించి వదిలివేస్తే అల్జీరియా సమస్య పరిష్కారమవుతుంది. అదేవిధంగా అల్జీరియా సమస్య కేవలం ఫ్రాన్స్‌కి సంబంధించినదేగాదు. అది అంతర్జాతీయ సమస్యగా, ముఖ్యంగా వలస విధానాన్ని పారద్రోలాలనే వాంఛగల సమస్యగా రూపొందిన సమయాన్ని గుర్తించాలి. అల్జీరియన్ ప్రజల స్వాతంత్ర్యోద్యమానికి ప్రపంచ ప్రజలందరు సహాయ తమ చేయూతినిస్తూనే వుంటారు.



గత నెల 25 వ తేదీన ఢిల్లీలో రిపబ్లిక్ దినోత్సవ సందర్భంలో భారత ప్రభుత్వంచే నడపబడిన వైజ్ఞానిక పోటీలలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు అనే బుర్రకథకు ప్రథమ బహుమతినందిన ఆంధ్రకళ ఖ్యాతితెచ్చిపెట్టిన శ్రీ బెనర్జీ. వీరు కృష్ణాజిల్లా తిరువూరు వాస్తవ్యులు. వయసు 28 సంవత్సరాలు.

ఉత్తమ నాటికకు బహుమానం

నిబంధనలు

"నాట్యకళి" సంపాదకులు శ్రీనివాస చక్రవర్తిగారిలా ప్రకటించుతున్నారు:

1. (అ) నాటికా ప్రదర్శనకాలం 40 నిమిషములకు మించరాదు.

(ఆ) ఒకే బస రంగం ఉండవలెను.

(ఇ) ఇతివృత్తము ఏ దయినా కావచ్చు.

(ఈ) నాటిక సద్యః రూపలదైనా, గేయరూపలదైనాగాని, లేక ఈ రెంటి మిశ్రమంగా నైనా వుండవచ్చు.

2. న్యాయనిర్ణేతలచే ఉత్తమమైనదిగా ఎంచబడిన దానికి ఆంధ్ర విశ్వవిద్యాలయ రిజిస్ట్రారు శ్రీ కొల్లాప్రగడ కోణయ్యగారు రు. 100 బహుమతి యిస్తారు.

3 (అ) న్యాయనిర్ణేతల నిర్ణయమే అంతిమనిర్ణయం. దానిమీద చర్చలకు తావుండదు.

(ఆ) వచ్చిన నాటికలలో ఏవీ ఉత్తమమైనవి కావని న్యాయనిర్ణేతలు భావించినచో ఆ సంవత్సరం బహుమానమే దేనికీ ఈయబడదు.

4. (అ) ముద్రణ, ప్రయోగం మొదలయిన వాటికి సంబంధించిన హక్కులన్నీ రచయితవే.

(ఆ) ఉత్తమ నాటికగా నిర్ణయించబడినదానిని రచయిత అనుమతితో "నాట్యకళి" కృతజ్ఞతతో ప్రకటించును.

(ఇ) అలాగే దానిని రచయిత అనుమతితో శ్రీ కొల్లాప్రగడ కోణయ్యపాల స్వామిగారు ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ప్రయోగించవచ్చును.

5 (అ) నాటిక ఇచ్చవారు ప్రచురింతురు, ప్రయోగించునది అయి ఉండరాదు.

(ఆ) కులమత రాజకీయ విద్వేషములు రెచ్చగొట్టునదిగా ఉండరాదు.

(ఇ) నాటిక మీద రచయిత పేరు ఉండరాదు. నాటిక పేరు, రచయిత పేరు, చిరునామా వేరే కాగితంమీద వ్రాసి పంపవలెను.

(ఈ) నాటిక ప్రతి ఒకటి పంపిన చాలును.

(ఉ) నాటిక ప్రతి 1వ ఏప్రిల్ 1958 లోగా సంపాదకుడు, నాట్యకళి, విజయవాడ-2 చిరునామాకు రిజిస్టరుపోస్టులో పంపవలెను. ఆపైన వచ్చిన నాటికలు పరిగణింపబడవు.

దొంగ

(8 వ పేజీ తరువాయి)

వన్నీటిస్నాన్ల తులలాడే దొంగిలాగ కనబడ్డాడనుంది. చేతులు వణకిపోయాయి. చేతిలోనినుంచి తేలజారి తేరవాని గుండెలా పగిలిపోయింది. పగిలిన కుండెంకాయల్ని చూచి నిశ్చేష్టుడై పోయాడు ముష్టివాడు. అతనికళ్ళలోంచి రెండు కన్నీటిచుక్కలు కేలు మీదపడ్డాయి. వంట్లో రక్తముంటే కళ్ళల్లోట రక్తము కారివుండేదేమో!

"వెధవ కుండపెంకుకోసం ఇంతదిగులుపడతావెందుకు నాయనా! ముందు మంచినీళ్ళు తాగు. బ్రతికి బాగుంటే అటువంటికుండలెన్నైనా వస్తాయి..." అని పోదార్చిందామె.

కాని ఆవిడకేం తెలుసు? ఆ ముష్టివాడికున్న ఆస్తి ఆ తేలే తప్పితే మిగిలిది కుండ పోక్కటేనని ... తనకు కుండ పెంకుల్లా కనిపించే ఆ ముంతనం ముష్టివాడు ప్రాణప్రదంగా భద్రపరచుకుంటాడని ఆమెకెలా తెలుస్తుంది?

పగిలిపోయిన కుండపెంకుల్ని దూరంగా పారేసి కోపితితో ముంచి నీళ్ళు త్రాగేడు ముష్టివాడు. "కలకాలం కలిమితో వర్ధిల్లుతల్లీ..." అని దీవించి ముష్టివాడు అడుక్కోడానికోసం సాగిపోయాడు.

చేతిలోని కర్ర తక్కు తక్కుమని చప్పుడు చేస్తూ ముందుకు కదిలిపోతూంది. ఒకటి, రెండు, మూడు ... పీధులన్నీ వొకజాన వెనుక వొకటి వెనక్కిపోతున్నాయి. తక్కువీధిలోకి వచ్చేడు ముష్టివాడు అయిదు నిముషాలు గడిచాయి. పది నిముషాలు దాటిపోతూంది ఇంకా ముష్టివాడు రాబడంలేదు.

"దొంగ! దొంగ!! దొంగ!!!" గట్టిగా కేకలు వినబడ్డాయి. తుక్కులు గోయ్యిమని మొరుగుతున్నాయి ముష్టివాడు ఒకలో కర్ర నిరికించుకొని, జోలెను గట్టిగా గుండెలకు హత్తుకొని గబగబా పరుగెత్తుకు వచ్చేస్తున్నాడు. అతని చేతిలోని జోలె సండుగా వుంది. భయంకరంగా మొరుగుతున్న తుక్కులు ముష్టివాడిని వెంటాడుతున్నాయి. "దొంగ... పట్టుకోండి...కొట్టండి... తుక్కుబాడ కండి" తుక్కులంటే గట్టిగా మొరుగుతున్న మనుష్యులు వేటగాళ్ళలా వాడి వెనకాలపడ్డారు.

ముష్టివాణ్ణి చూసి యింటి యజమానురాలు బయటకొచ్చి బయటకు వస్తూనే అరుగుమీద నుంచి కిందకి ముష్టివాణ్ణి అవతలకు పొమ్మన్నాడు. ఎవరూ ఏ యింటిసర్దనలూ రానివ్వడ లేదు ముష్టివాడికి కళ్ళు పణకిపోతున్నాయి. గుండెను చేతితో పట్టుకొని ఎదురుగావున్న అరుగుమీద నాలి పొయ్యాడు కొళ్ళుకరకపొయ్యాడు

అలా ఎంతసేపు పడివున్నాడో తెలియదు. ఎవరో వచ్చి డొక్కల్లో తిన్నుతున్నారు లేవబోయ్యని. ముష్టివాడు. వాడి ఖర్మానికి వాణ్ణి పడిలేసి తనదారిని తేలచక్కపొయ్యాడు.

మెల్లిగా లేచాడు దొంగ. చేతి కర్రను పట్టుకున్నాడు, తడబడుతున్న అడుగులతో తల వంచుకుని నడుస్తున్నాడు. తను నివసిస్తున్న చోటుకు బయల్దేరేడు. ఆ చెట్టుకింద అతనిరుటి అభాగ్యులే అతనులున్నారు చెట్టుకింద చతికిలబడ్డాడు ముష్టివాడు. మిగిలిన బిచ్చగాళ్ళు ఎర్రగా వాడిపోవుచూశారు. నిముషమైనా గడవకుండానే తదో అందరి నోటిమ్మటా "దొంగ, దొంగ" అని కేకలు వినిపిస్తున్నాయి. పిల్లలు ఘొల్లు మన్నారు. తల్లులు తమపిల్లల్ని గట్టిగా గుండెలకు హత్తుకుంటున్నారు. పసి పాపలు తల్లుల రొమ్ములకు బల్లుల్లా అతుక్కుపోతున్నారు.

ముగ్గురికి మధ్యనుండి దొంగదగ్గి రకుపోయాడు. "దొంగల్లా, దుర్మార్గులూ యిక్కడవుండడానికి వీలులేదు పొ" అంటూ కర్రతీసుకొని దొంగ మీదకుపోయాడు. దొంగ బాల్లోకపు తీరంగా చూశాడు. "అబ్బోటివాళ్లె తమను తరుముతున్నారే! తనవాళ్లలో కేవలం తనకు చోటు లేకపోయింతే...!" అని బలంగా నిట్టూర్పు విడిచాడు.

"ఏం పిల్లలేయింకా!" గట్టిగా గర్జించాడొకడు. అందరూ కర్రలు వైకెత్తి.

"మాటిమాటికి లేచి..." మెల్లిగా లేచాడు దొంగ. వీధితలవాతవీధి గడిచి పోతూంది. పూరి 2 వరకు బిచ్చగాళ్ళు పాలకేంద్రం దాటిపోతున్నారు.

ఎదురుగా స్మశానం ఆవలిస్తూంది. మధ్యనున్న మర్రిచెట్టు జుట్టు విరబోసుకొని వికటించి నవ్వుతూంది. దొంగను కక్కులు ఆహ్వానిస్తున్నాయి. సంతోషిస్తూ నిలబడిపోయ్యాడు దొంగ.

"ప్రపంచంలో సమానమంటూ ఎక్కడైనా వుంటే అది వొక్కటి స్మశానంలోనే తప్పితే కాన నాతుంది. ఇక్కడ మనుష్యత్వం మాత్రమే ముఖ్యమైనది. కాస్తా బీదా అదరూ ఆఖరికి యిక్కడికే రావలసినవారు వుంటుంది. అందరూ స్మశానవాసులకు సమానులే. నవ్వుకూడా జాలిపడకు రా. స్మశాన వాసులు తన వ్యాపకంలో తప్పకుండా నీకు చోటిస్తుంది..." అంటూ చల్లగాలికి పూసలాడుతున్న చెట్టు కొమ్మలు చేతులు పూపుతూ ముష్టివాణ్ణి పిలుస్తున్నాయి.

దొంగ అడుగులు ముందుకుపడ్డాయి చెట్టుక్రింద ఆ దౌర్భాగ్యుడు చాపముట్టలా చతికిలబడ్డాడు ఆలసిపోయిన ఆ అభాగ్యుడికి చెట్టుకొమ్మల మధ్యనుండి సరులు పీల్చుతున్నాయి దొంగ పడుకున్నాడు నక్కలు జోలపాటలుపాడుతున్నాయి.

గరిద్రుడికి కడుపు నిండినట్టుగా తెలియకుండా నిద్రపట్టేస్తున్నాడు. కాళ్లు లోపలికి ముడుకొలుపుకు పాడుతున్నాయి. కాని ఆ జోలపాటలు దొంగచెవిలో ప్రవేశించలేకపోతున్నాయి. ఆ దొంగ మరియు లేవలేదు.

స్మశానవాసి ఆ దౌర్భాగ్యుడికి తన వాత్సల్యం స్థానమిచ్చింది.

స్థానికసంస్థలకు రాష్ట్రప్రభుత్వసహాయం

1957-58 లో రు. 50 లక్షలు

హైదరాబాదు, జనవరి 29

ముగిసిన 1957-58 సంవత్సరానికి స్థానికసంస్థల అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్ర ప్రభుత్వం రు. 50 లక్షల ఎస్సెడీయిచ్చిందని, అంటే మొత్తం ఈ సంవత్సరంలో ప్రజలు చెల్లించిన తమవంతు సొమ్ముతోపాటు ఒక కోటి రూపాయలు విలువగల స్థానికాభివృద్ధి పథకాలు అమలుచేసి పనులు జరిపినట్లు ఈ రోజున ప్రణాళిక మంత్రి శ్రీ వి. రాజగోపాల్ మీడియా తెలియజేశారు. (వి.వి.)